## క్లుప్తంగా

### తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఆలయ నిర్వాహకులతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోకి కొత్తగూడెం గ్రామంలోని జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవంలో సోమవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి రమేష్ నాయక్, నాయకులు వీరస్వామిగౌడ్, నవీన్‌గౌడ్, రవి, అర్జున్ పాల్గొన్నారు.

### విద్యార్థికి ఎమ్మెల్యే సన్మానం



ఎలిశాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: కష్టమనకుండా ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో జహీరాబాద్ టాపర్‌గా నిలిచిన ఎలిశాను సోమవారం ఎమ్మెల్యే సన్మానించారు. పట్టణంలోని క్రిస్టియన్ కాలనీకి చెందిన సుధాకర్ కుమారుడు ఎలిశా నీట్‌లో 720 మార్కులకు 670 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలిశా నీట్‌లో సత్తా చాటడం ప్రతిఒక్కరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, సర్పంచ్ సురేష్, పీఆర్‌టీయూ సంఘం నాయకులు వరాలు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం



పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నట్టు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని 24వ వార్డులోని మల్లికార్జునహిల్స్‌లో రూ.50 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా పట్టణం అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నందారం నర్సింహాగౌడ్, కౌన్సిలర్‌లు పద్మావతి, కృష్ణ, కోఆప్షన్ సభ్యులు రాములు, మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, కొల్లూరు గోపాల్, దాస్, కాలనీ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు రాంబాబు, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజు, ట్రెజరీ శివకుమార్ పాల్గొన్నారు.

### 'గేట్'లో గిరిజన విద్యార్థి ప్రతిభ



హరిసింగ్ సేవాలాల్

జహీరాబాద్ టౌన్: ఎంటెక్ ప్రవేశం కోసం నిర్వహించే గేట్‌లో జహీరాబాద్‌కు చెందిన గిరిజన విద్యార్థి సత్తా చాటాడు. మొగుడంపల్లి మండలంలోని చున్నంబట్టి తండాకు చెందిన వ్యవసాయ కూలీ చందర్ కుమారుడు హరిసింగ్ సేవాలాల్ గేట్‌లో క్వాలీఫైడ్ అయి మద్రాస్ ఐఐటీలో సీటు సాధించాడు. 1 నుంచి 5వ తరగతి వరకు హరిసింగ్ చున్నంబట్టి తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివాడు. నవోదయ ఎంట్రెన్స్‌లో క్వాలీఫైడ్ అయి వర్గల్ నవోదయలో 6 నుంచి 10వ తరగతి వరకు ట్రైబుల్ వేల్ఫేర్ రెసిడెన్సీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. జేఈఈ మెయిన్ ర్యాంక్ సాధించి ఎన్ఐటీ హిమాచల్‌ప్రదేశ్‌లో బీటెక్ చదివాడు. ఇటీవల గేట్ పరీక్షరాసి ఎంటెక్‌లో సీటు సాధించాడు. హరిసింగ్ గేట్‌లో క్వాలీఫైడ్ అయి మద్రాస్ ఐఐటీ (ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ అండ్ సిస్టం)లో సీటు సాధించడంపై తల్లిదండ్రులు, తండావాసులు హర్షం వ్యక్తం చేశారు

### విద్యా దినోత్సవానికి హాజరుకావాలి

సదాశివపేట(సంగారెడ్డి): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహిస్తున్న విద్యా దినోత్సవానికి తల్లిదండ్రులు హాజరుకావాలని ఎంఈఓ దండు అంజయ్య పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రహమత్‌నగర్ కాలనీలో ఎంఈఓ దండు అంజయ్య విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వానపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రహమత్‌నగర్ కాలనీలో ప్రాథమికోన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, ఫర్నిచర్ పెయింటింగ్, గ్రీన్ చాక్‌బోర్డ్స్, ప్రహరీ గోడ, వంటగది, నూతన తరగతి గదులు, భోజన శాల, లైబ్రరీని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి ప్రారంభిస్తారని ఎంఈఓ తెలిపారు.



జిన్నారం: బొల్లారంలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, నాయకులు



జిన్నారం: గురుకుల పాఠశాలలో..



జోగిపేట: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

# మానవ మనుగడకు మొక్కలే ఆధారం

- ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఉత్సాహంగా హరితహారం

జహీరాబాద్: జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలతో పాటు ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటారు. హరితహారంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మొక్కల అవశ్యకతను వివరించారు.



జహీరాబాద్: మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



నారాయణఖేడ్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



రామచంద్రాపురంలో..



కంది (సంగారెడ్డి): చేర్యాలలో..



జహీరాబాద్‌లో..



సంగారెడ్డి మున్సిపాలిటిలో..



పటాన్‌చెరు టౌన్‌లో..

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

పటాన్‌చెరు టౌన్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు అన్నారు. మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో 7శాతం గ్రీనరీ పెరిగిందన్నారు. ప్రతిఒక్కరూ హరితహారంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డుసభ్యులు దుర్గయ్య, కృష్ణ, భుజాంగం, శ్రీను, మురళి, వెంకటేశ్, ఆంజనేయులు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న నీలం మధు

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పారిశ్రామికవాడలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ముత్తంగి, ఇస్నాపుర్, రుద్రారం, చిట్కుల్, ఇంద్రేశం ఇతర గ్రామాల్లో ఎంతోమంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇంటి స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకునే వారికి రూ.3లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గంగాధర్, విష్ణు, నర్సింగరావు, అశోక్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని పోతులబోగుడా గ్రామంలో సోమవారం కాంగ్రెస్‌కు చెందిన పలువురు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరం చైర్మన్ వీరారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శేఖర్, నాయకులు యాదగిరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### విరాళం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ, ఈశ్వరీమాత, సిద్ధప్పల విగ్రహాలను అందించేందుకు స్థానిక నాయకుడు పుల్లగుర్ల లక్ష్మారెడ్డి రూ.లక్ష విరాళాన్ని సోమవారం అందజేశారు.

# విద్యతోనే సమాజంలో గుర్తింపు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: విద్యతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండలంలోని బీరంగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు–మనబడి పథకంలో భాగంగా పూర్తిచేసిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు–మనబడి పథకంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 55 పాఠశాలలను ఎంపిక చేసి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతి పాఠశాలలో మౌళిక వసతులను కల్పిస్తోందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్‌చైర్మన్ నరసింహగౌడ్, మండల విద్యాధికారి రాథోడ్, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యాధికారులు, పాల్గొన్నారు.

**ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి**

పటాన్‌చెరు టౌన్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ఆల్విన్‌కాలనీ, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన హరితహారంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆల్విన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును ప్రారంభించారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ బన్సీలాల్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

**విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

జిన్నారం(పటాన్‌చెరు): మన ఊరు– మన బడి పథకం ద్వారా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం మండలంలోని బొల్లారం, కిష్టాయిపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు– మన బడి పథకంలో భాగంగా అభివృద్ధి చేసిన పాఠశాలలను సోమవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా జిన్నారం నుంచి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించారు. జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, నాయకులు చంద్రారెడ్డి, వెంకటేశం గౌడ్, ప్రకాశ్‌చారి, హన్మత్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

ఈ నెల 22న సీఎం కేసీఆర్ పటాన్‌చెరులో నిర్వహించే పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు హాజరు కానుండటంతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జిన్నారం మండల బీఆర్‌ఎస్ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం సభను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ పోటీని విజయవంతం చేయాలి

నారాయణఖేడ్: త్వరలో నిర్వహించనున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి కోరారు. నారాయణఖేడ్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డితో కలిసి పలువురు యువతీ యువకులతో పోటీలకు సంబంధించి సోమవారం రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి విజేతలకు ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు 76618 99899 నెంబరుకు ఫోన్‌చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ దారం శంకర్, నాయకులు హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంజీవరెడ్డి

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

జిల్లా వ్యాప్తంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీని నినాదాలు చేశారు.



జిన్నారం: గుమ్మడిదలలో రోగులకు పండ్లు అందజేస్తున్న నాయకులు



నారాయణఖేడ్ కేక్‌కట్ చేస్తున్న నాయకులు



జోగిపేటలోని కాంగ్రెస్ కార్యాలయంలో..

## సంక్షిప్త వార్తలు

◆ **అద్దె భవనం కావాలి**

సంగారెడ్డి మున్సిపాలిటీ: ప్రభుత్వ కార్యాలయానికి అద్దె భవనం లీజ్‌కు కావాలని జిల్లా లీగల్ మెట్రాలజీ ఆధికారి ప్రవీణ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంటినంబర్ 5–3–202, శాంతినగర్‌లో ఉన్న ఇన్‌స్పెక్టర్ లీగల్ మెట్రాలజీ కార్యాలయం తరలించుటకు 1000 నుంచి 1200 చదరపు ఫీట్లు కార్పెట్ విస్తీర్ణంతో కూడిన ఇల్లు అద్దెకు ఆహ్వానిస్తున్నట్లు, అద్దె రుసుం ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించనున్నట్టు తెలిపారు. వివరాలకు 6304982375, నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

◆ **విద్యాసంస్థలు సహకరించాలి**

నారాయణఖేడ్: విద్యార్థుల బస్‌పాసుల విషయంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు సహకరించాలని నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. టెన్త్ వరకు చదువుతున్న బాలికలకు, 12ఏళ్ల లోపు బాలురకు ఉచిత బస్‌పాసులను అందజేస్తున్నామన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల వారు అడ్మినిస్ట్రేషన్ ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫీజును చెల్లించి బోనాఫైడ్‌లు అందజేసి పాసులు పొందాలని సూచించారు. ఇంటర్ చదివే విద్యార్థులకు అడ్మిషన్ నెంబరు ఇచ్చి పాసులు పొందాల్సి ఉంటుందన్నారు. ఇంటర్ కళాశాలలు ప్రారంభమై 20 రోజులు, పాఠశాలలు ప్రారంభమై వారం గడచినా పాసులు పొందే విషయంలో ఆయా విద్యాసంస్థల స్పందన అంతంత మాత్రంగానే ఉందన్నారు. పూర్తి వివరాలకు ఖేడ్ ఆర్టీసీ బస్టాండ్‌లోని బస్‌పాసు కౌంటర్‌లో సంప్రదించాలని సూచించారు.

◆ **డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి**

రాయికోడ్(అందోల్): మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు విధిగా లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధిస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు తప్పవని హెచ్చరించారు. తమ సూచనలను విధిగా పాటించి సహకరించాలని సూచించారు.

◆ **దీపధూప నైవేద్య పథకానికి ఆలయం ఎంపిక**

నారాయణఖేడ్: దేవాలయాల్లో నిత్య అర్చన కోసం దీపధూప నైవేద్య పథకంలో భాగంగా దేవాదాయశాఖ నారాయణఖేడ్ మండలంలోని లింగాపూర్‌లోని శివాలయాన్ని ఎంపిక చేసింది. ఆలయ పూజారి మడపతి సంగయ్యస్వామి దీపధూపనైవేద్య పూజారిగా ఎంపికయ్యారు.

◆ **నేడు హనుమాన్ చాలీసా పారాయణం**

నారాయణఖేడ్: పట్టణంలోని కల్పనా ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

◆ **తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**



కంది(సంగారెడ్డి): పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాయబ్ తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ కంది మండల కేంద్రంలోని సర్వే నంబర్ 615, 460లలోఉన్న ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, సుజాత, రవి పాల్గొన్నారు.

◆ **ప్రభుత్వ బడుల్లో హరితహారం**

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా 1,200 మొక్కలను నాటారు. నందికంది ప్రభుత్వ పాఠశాలలో జరిగిన హరితోత్సవం కార్యక్రమానికి మండల విద్యాధికారి దండు అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం**

కల్హేర్(నారాయణఖేడ్): అంగన్‌వాడీ కేంద్రం తెరుచుకోవడం లేదని కల్హేర్ సర్పంచ్ పెరుమాండ్ల లచ్చవ్వ సోమవారం ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కల్హేర్ మండల కేంద్రంలో దళితవాడలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి 10 రోజులుగా తాళం వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందడంలేదని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపించి అంగన్‌వాడీ కేంద్రం సేవలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ **కళాశాలల సందర్శన**

సంగారెడ్డి టౌన్: ప్రతిఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని బాలికల డిగ్రీ, జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని పరిసరాలు, మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మూత్రశాలలో వెండిగ్ మిషన్ తప్పనిసరిగా పెట్టాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యాబ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

◆ **ధ్రువపత్రాల జారీలో ఇబ్బందులు లేకుండా చర్యలు**

నారాయణఖేడ్: వెనుకబడిన తరగతుల్లోని కుల, చేతివృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం నిమిత్తం అవసరమైన కుల, ఆదాయ ధృవపత్రాల జారీలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఖేడ్ తహశీల్దార్ మురళీధర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మీ–సేవ ద్వారా ఆయా ధృవపత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను పరిశీలిస్తున్నామన్నారు. దాదాపు 5వేల వరకు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

◆ **సమస్యలు పరిష్కరించాలి**

సంగారెడ్డి టౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం కలెక్టరేట్ ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్‌ఓ మంచు నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, లక్ష్మి, యాదమ్మ పాల్గొన్నారు.

◆ **రాయసముద్రం చెరువు అభివృద్ధికి కృషి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని రాయసముద్రం చెరువు అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. సోమవారం రాయసముద్రం చెరువును అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతినగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఐజీ కాలనీ, పట్టణంలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలకు చెందిన వ్యర్థ జలాలు చెరువులోకి చెరువులో కలవకుండా చెరువు చుట్టూ పైప్‌లైన్ వేసేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

◆ **రోడ్డు నిర్మించాలని నిరాహార దీక్ష**

న్యాల్‌కల్(జహీరాబాద్): గుంతలమయంగా మారిన తమ గ్రామానికి వెళ్లే రోడ్డును బాగు చేయాలని కోరుతూ మండలంలోని వడ్డి గ్రామ ప్రజలు సోమవారం నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ డప్పూర్ నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారిందని, రోడ్డు బాగు చేయాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీక్షకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్, టీజేఎస్ నాయకులు ఆశప్ప మద్దతు పలికారు.

◆ **లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం**



జహీరాబాద్: ఎంపీపీ అధ్యక్షుడిగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా లక్ష్మారెడ్డి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో లక్ష్మారెడ్డి దశదిన సందర్భంగా సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చేనేత సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ **రూ.600 కూలి చెల్లించాలి**

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేస్తున్న కూలీలకు రోజు కూలి రూ.600 చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామంలో సోమవారం ఆయన పర్యటించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలన్నారు. ప్రతి వారం కూలీలకు కూలి డబ్బులు బిల్లులు చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సర్పంచ్‌ను నిలదీసిన గ్రామస్తులు**

కోహీర్(జహీరాబాద్): మండలంలోని మనియార్ పల్లి సర్పంచ్ వెంకట్‌రామ్‌రెడ్డిని సోమవారం గ్రామప్రజలు నిలదీశారు. గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న కబ్జాకోరులకు సర్పంచ్ మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో సర్పంచ్ స్పందిస్తూ గ్రామప్రజల కోరిక మేరకు 6 నెలలగా భూవివాదాల్లో తాను జోక్యం చేసుకోవడంలేదని స్పష్టం చేశారు. ఎరుకల సంఘం జిల్లా డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎరుకలి అశోక్ కల్పించుకొని ఇరువర్గాలకు నచ్చ చెప్పారు. సమస్య పరిష్కారానికి చర్చలు నిర్వహించేందుకు అంగీకారానికి వచ్చారు.

◆ **మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు**

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాన్ని పార్కింగ్‌కు వినియోగించుకోవటంపై సీఐటీయూ నాయకులు సోమవారం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య మాట్లాడుతూ బొల్లారం పారిశ్రామిక వాడలోని సీకోమాక్ పరిశ్రమ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాన్ని పార్కింగ్ చేసేందుకు వినియోగిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని అధికారులకు పలుసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాలని కోరారు.